

# రాతి గుర్రం

కె. రామలక్ష్మి

నడిరోడ్డుమీద కారు పంచరయింది.

"ఇవి ఎప్పుడూ యింతే- అంతా విరగబడిచూసేలా చేస్తాయి." అని విసుక్కుంటూ కారుదిగాడు కృష్ణమూర్తి. ఎలాగో కష్టపడి కారుని ఓ వారకి తోశాడు. కారు తోలడమే తప్పించి కారు గురించి యింకేం తెలుసుకోని కృష్ణమూర్తికి ఒకటేదారి తోచింది— కారు లాక్ వేసేసి మెకానిక్‌కి చెప్పడమే. అద్దాలన్నీ తీసి లాక్ వేశాడు. కారు తాళం జేబులో పడేసుకుని నడక ప్రారంభించాడు. పార్కు మూడుపక్కలా తిరిగి నాల్గోపక్కకి వెళితేగాని టాక్సీ దొరకదు. "ఎలాగా పార్కుకి ప్రదక్షిణం

చేస్తున్నాంకదా, పేవ్‌మెంట్‌మీద మనుషు లని తోసుకుంటూ ఎందుకు? పార్కు లోపలి నుంచే నడుద్దా'' మని గేటుదాటి లోపలికి ప్రవేశించాడు. ''ఎన్నాళ్ళయింది యీ పార్కులో నడిచి?'' అనుకుంటూ పాత జ్ఞాపకాలు నెమరువేసుకోవడం ప్రారంభించాడు. పిల్లలింకా పుట్టకముందు ఈ పార్కులోనే ఏ కారణం లేకుండా కాళ్ళరిగేలా తిరిగేవారు ఇద్దరూ. పెళ్ళికాని క్రితం మరీను. రాధాయిని బలవంతంచేసి పార్వతితో సహా పార్కుకి లాక్కొచ్చే వాడు. ఏం పార్వతో. అప్పటికీ ఇప్ప టికీ మారనేలేదు—బయటికి వచ్చిదంటే చాలా - సమలడానికి ఏదో ఒకటి కొనివ్వాలి. లేకపోతే—శేండి. ''బోర్ పోవాం'' అని లేచేది. ఓ పదేసి పేరుసెనక్కాయ లిచ్చి అవి అయిపోయాక మళ్ళీ జేబు లోంచి తీసిచ్చేవాడు. అప్పుడదే బ్రహ్మానందంగా వుండేవి. ఆలోచనలో పూర్తిగా మునిగి నడుస్తున్న కృష్ణమూర్తి టక్కున ఆగాడు. పార్కు బెంచీమీద కూర్చున్న ఇద్దరు తమ సంగతే మాట్లాడుతున్నట్టు అనుమానంవేసి— ఆగి జేబులోంచి ఓ సిగరెట్టు తీశాడు వెలిగిద్దామని. సందేహం లేదు. పార్వతిని గురించే మాట్లాడుతున్నారు. ఎంత విన కూడదనుకున్నా కాళ్లు నడవడం మానే శాయి కృష్ణమూర్తికి. సాధారణంగా పక్క వాళ్ళమాటలు వినడంలో సరదాలేదు కృష్ణమూర్తికి. కాని ఎదురుచూడని సందర్భంలో పార్వతినీ తననీ గురించిన మాటలు చెవులకి తాకగానే—పూర్తిగా వినాలన్న కుతూహలం కృష్ణమూర్తిని కదలనియ్యలేదు. ''ఎక్కడా దొరకలేక పోతే పార్వతిని అడక్కపోయావా?'' అందొక కంఠం.

''నిజమేసుమా గుర్తు రాలేదేమిటో గాని. అయినా ఏం చేస్తుంది, చెప్పు అలాంటి మొగుణ్ని పెట్టుకుని. ఎంత సేపూ తన గుగ్గిళ్ళ గొడవేగాని పెళ్ళాం రావాలని చూసెరగడు. ఓ సరదా లేదు. ఏం లేదు. ఎప్పుడూ అతగాడికి అవతల పని. ఈవిడగారికి ఇంట్లోపని. అందుకే రెండోకంటికి తెలియకుండా యింట్లో సరుకులు అమ్మేస్తూంటుంది'' అంది రెండో కంఠం.

''రామ! రామ! నేను గుర్రాన్నా! అన్యాయం'' అనుకున్నాడీ మాటలువిన్న కృష్ణమూర్తి. చెట్లదగ్గిరకి వెళ్ళి తొంగి చూశాడు కృష్ణమూర్తి. గడ్డిలో పడి దొర్లుతూ ఆడుకుంటున్నారు యిద్దరు పిల్లలు. పక్కనే ఉన్న బెంచిమీద కూర్చుని లోకాభిరామాయణం మాట్లాడు కుంటున్నారు—తల్లులు!

వాళ్ళమాటలు సగమే అర్థమయ్యాయి కృష్ణమూర్తికి. చాలినంత చేతికర్చులిస్తూనే ఉన్నాడే—మరి డబ్బుకోసం సామా నెందుకు అమ్ముతుంది?.........'అయినా



ఈ మధ్య పార్వతి కొంచెం విసుగ్గా ఉంటూంది'' అనుకుంటూ నడక సాగించాడు. ఓసారి అడిగాడు కూడా. ''ఏం పనీపాటా లేక'' అంది. దానికి అర్థం తెలియలేదు కృష్ణమూర్తికి. ''పార్వతిని నేనేం నిర్లక్ష్యంచేయడంలేదు కదా?'' తనని తనే ప్రశ్నించుకున్నాడు కృష్ణమూర్తి'' పాపం. ఎన్నోసార్లు ఎక్కడకేనా వెళదామా; అంటూ అడిగింది. కాని ఎప్పటికప్పుడే ఏదో అడ్డంకివచ్చి ఓ సినిమాకి కూడా వెళ్ళడం పడటం లేదు. ఛ ఛ. యింక అలా జరగనివ్వకూడదు వారానికో రోజైనా ఎక్కడికేనా తీసుకువెళతాను.'' అనుకొని కాలుస్తున్న సిగరెట్టు

కింద పడేసి జోడుతో తొక్కాడు. జేబుల్లో చేతులు పోనిచ్చి చకచక టాక్సీ స్టాండు వేపు నడిచాడు కృష్ణమూర్తి.

టాక్సీలో కూర్చున్న కృష్ణమూర్తి మనసు చుట్టూ పార్వతి అల్లుకుంది. పాపం పిల్లలూ యిల్లూ ఆడవాన్ని కట్టి పడేస్తాయి. వారికి ఎంతో ఉత్సాహం కల్గిస్తే - నీ యీ సంకెళ్ళు ఆనందం కల్గించే వె అని తోచదు—అనుకున్నాడు.

టాక్సీ యింటిముందు ఆగింది. దిగి డబ్బులిచ్చి మెట్లెక్కాడు. అప్పుడే చిన్న షాపింగు బాగ్‌తో పార్వతి వీధిగుమ్మం దాటి తాళం వేయడానికి వెనక్కి తిరిగింది. మెట్లెక్కుతున్న కృష్ణమూర్తిని చూసి నంచి వెనక్కి పట్టుకుంది.

"అయితే వాళ్ళన్నది నిజమే నన్న మాట" అంటూ పార్వతిని ఒక చేత్తో పట్టుకని వెనక్కి వంగి సంచీ లాక్కున్నాడు కృష్ణమూర్తి.

"ఏం లేదు కృష్ణా నువ్వింకా అప్పుడే రావుకదా అని అలా లలితగారింటికి వెడదామని" తడబడుతూ ఆగింది పార్వతి. అప్పుడే చూసింది కృష్ణమూర్తి ముఖం—చాలా తీక్షణంగా ఉండడం. వేయబోయిన తాళం తీసేసి సంచీతోసహ లోపలికి నడిచింది. సంచీ తీసుకెళ్ళి వంటింట్లో వారకిపెట్టి కాఫీ కలిపే ప్రయత్నంలో పడింది పార్వతి.

హాల్లో సోఫాలో కూలబడ్డాడు కృష్ణమూర్తి పార్కులోవాళ్ళనుకున్న మాటలు అబద్ధం అనీ, పార్వతి అలాంటిపనులు చేయదనీ తనదే తప్పనీ—ఎన్నెన్నో అనుకున్నాడు. కాని ఇప్పుడు అవన్నీ తప్పు. పార్కులో విన్నమాటలే రైటూ అయేసరికి చాలా నీరసం వచ్చేసింది కృష్ణమూర్తికి. ఈ పార్వతికి ఏమైంది? అనుకున్నాడు.

పార్వతి కాఫీకప్పుతో వచ్చి ఎదురుగా నిలబడ్డా గమనించలేదు కృష్ణమూర్తి.

కాఫీకప్పు బల్లమీదపెట్టి కృష్ణమూర్తి పక్కన కూర్చుంది పార్వతి "ఈ రోజు ఏమైంది? కారేదీ!" అడిగింది.

పార్వతి ముఖంకేసి చూడకుండా జరిగిన విశేషాలన్నీ చెప్పాడు కృష్ణమూర్తి.

ఆప్యాయంగా కృష్ణమూర్తి ముఖం రెండు చేతులతోటీ నిమిరి తన పక్కకి తిప్పుకుంది పార్వతి.

"నే చెప్పింది నమ్ముతావా?" అడిగింది.

"నిన్ను ఎప్పుడు నమ్మలేదు పార్వతీ, అయినా ఎందుకు నీకీ కక్కుర్తి? నేనేం లోటు చేశాను నీకు?"

"చూడు లలిత మొగుడికి ఉద్యోగం పోయింది. రెండు నెలలనుంచీ నానా యిబ్బందీ పడుతున్నారు వాళ్ళు ఉద్యోగం



యువ




దొంగేవాకా ఆదుకోవడం స్నేహధర్మం కదూ? డబ్బెంతిచ్చినా సరిపోదు. అంచేత వారం వారం కొద్దిగా సామాను సద్దుతున్నాను దీన్లో తప్పేముంది చెప్పు?"

నమ్మలేనట్టు భార్యముఖం కేసి చూశాడు కృష్ణమూర్తి. "నానిగాడి మీద ఒట్టు కృష్ణా. కావలిస్తే నువ్వే యీ సంచి పట్టుకెళ్ళి లలితకియ్యి. దీన్లో దొంగతనం లేదు. అమ్ముకోవడం లేదు. లలిత చిన్నతన పడకుండా రెండోకంటికి తెలియకుండా చేస్తున్నా—నన్ను నమ్మవా?" అప్పుడే పార్వతి కళ్లు వర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి.

అమాంతం పార్వతిని తన కౌగిటిలోకి లాక్కొన్నాడు కృష్ణమూర్తి. ఊపిరాడనంత గట్టిగా తన గుండెకి అద్దుకున్నాడు.

"లేదు పార్వతీ ఓ క్షణం నిన్ను నేనే నమ్మలేకపోయాను. అంతే" అంటూ పార్వతి నుదిటిమీద ముద్దు పెట్టుకున్నాడు.

"నాకు దానా గుగ్గిళ్ళ మీదే ధ్యాస ఉంటే—"

"పోనీలెద్దు లోకం కంటికి కనిపించినదే నిజం అనుకుంటుంది. మనకెందుకు దాని గొడవ? మనిద్దరి మధ్యా అపనమ్మకం లేనంత వరకే — నా బాధ్యత" అంటూ చప్పగా చల్లారిన కాఫీ కప్పు అందించింది కృష్ణమూర్తి పెదవులకి.

"నేనుట్టి గుర్రాన్నే కాదు—మరీ రాతి గుర్రాన్ని పార్వతీ. కాకుంటే



స్త్రే యీ చన్నీళ్ల ఇంతరుచిగా తాగు
1+X
పవ్వ రాలగుర్రాలివి కాదు. గ్రనై
— నావెంట తీర్చిదిద్దుకున్న సీకు యీ

కాఫీ ఓ పెక్కా" అంటూ కాఫీ కప్పుతో
పాటు కృష్ణమూర్తిని కూడా లేవదీసింది
పార్వతి.